మెనిమెంటు

ద్విభాష్యం రాజేశ్వరరావు



ఒకనాటి మధ్యాహ్న సమయంలో—

'బాబా ఇన్‌స్ట్రుమెంటు కంపెనీ' కార్మికులు సమ్మెలోకి దిగేరు !

ఈ వార్త విన్న మంత్రివర్యులు కార్మికుల్ని రక్షించటంకోసం ఆ వూరి విమానాశ్రయంలో దిగేరు !!

కంపెనీ ఆస్తిపాస్తుల్ని కార్మికులు ధ్వంసం చేయకుండా పరిరక్షించటానికి — పోలీసువారు వేనుల్లో దిగేరు !!!

ఇంతమంది ఇన్ని విధాల దిగినా, కంపెనీ పాలకవర్గంవారు' మాత్రం ఒక్క 'మెట్టు కూడా దిగలేదు !!!!

దిగవలసిన అవుసరం తమకు లేదని బల్ల మీద రూళ్ళకర్రతో కొట్టి మరీ చెప్పారు. ఢంకామీద కొట్టి చెప్దామనుకున్నారు కాని ఆ కంపెనీలో కొన్ని సున్నితమయిన పరికరాలే తప్ప ఢంకాలు తయారు చేయరు కనుక వారికా అవకాశం చిక్కలేదు. అసలు, ఆ మధ్యాహ్న సమయంలో కార్మికులు సమ్మెకు దిగిన కారణం ఇది –

'లంచ్' సమయంలో ఆ కంపెనీచేత నడపబడుతున్న కేంటీనులో 'చటోపాధ్యాయ' తన అనుచరులతో కలిసి కూర్చుని కబుర్లుచెప్తూ, భోజనానికి ఉపక్రమించేడు. చటోపాధ్యాయ ఆ కంపెనీ కార్మికవర్గానికి నాయకుడు. మనిషి సన్నగా పీలగావున్నా అతని బుర్ర అమోఘమయినదని ఆ కంపెనీలో చాలామంది అభిప్రాయం. ఈ అభిప్రాయంతో ఏకీభవించటానికి చటోపాధ్యాయకు అణువంతయినా అభ్యంతరం లేదుకూడా !

"మేనేజిమెంటు ఈ మధ్య మరీ మితి మీరి పోతోంది గురూ!" అన్నాడొక శిష్య పరమాణువు

గురువు అవునన్నట్టు తల ఆడించి ఊరుకున్నాడు.

'ఏమిటి? ఏమైంది?' అని అడగలేదు తను. అలా అడిగితే అతని గొప్పతనమేలేదు.

"...మన ముత్తెంగాడు లేడూ? ఎవరు? మన 'ప్యూను' ముత్తెంగాడు— ఆడికి, సరిగ్గా పన్జెయ్యలేదని చెప్పి ఛార్జిషీటిచ్చేసినారు. మనం ఇలా వూరుకుంటే శానా గోరాలు జరిగిపోతాయి." అని ఆగేడు శిష్యుడు. ఆగేక, తను చెప్పిన సంగతి 'గురుడు' మీద ఏ మాత్రం పని చేసిందో చూస్తూ వుండిపోయాడు. అంతలోనే సర్వరు కుర్రాడు "సార్! కర్రీ!" అంటూ ప్లేటుతో కోడిగుడ్డు తీసుకొచ్చి అక్కడ వుంచేడు,

చటోపాధ్యాయ సర్వరు కుర్రాడి వంక సీరియస్‌గా చూసేడు. తరువాత "ఇదేటిరా?" అన్నాడు. అనలేదు, అరిచేడు!! తను ప్లేటుతో తెచ్చింది ఉడికించిన కోడిగుడ్డే తప్ప పేలబోయే ఆటంబాంబు కాదని చెప్పినంత సున్నితంగా "గుడ్డు..కోడిగుడ్డు" అన్నాడు.

"అది కనబడుతూనే వుంది! గుడ్డు కోడి కాకపోతే నువ్వెడతావేటి? అసలు 'మెనూ' ప్రకారం ఈమేళ కాంటీనులో ఏం వండాలి?" అన్నాడు.

"చేపల కూర" అన్నాడు వాడు నసుగుతూ.

"మరి వండలేదేం? గుడ్డెందుకు పట్టుకొచ్చావ్? మాకు చేపలకూరే కావాలి?" చటోపాధ్యాయకు చేపలన్నా, ప్రైక్కులు చేయించటమన్నా చాలా ఇష్టం, అతడు పుట్టటం వంగదేశంలోనయినా, పెరగటం ఆంధ్రదేశంలోనే జరిగింది. '. ఆవేశానికి మటుకు అతని నరనరాల్లో వంగరక్తం నిండుగా వుంది.

"నాకేం తెలీదు సార్! కేంటీను మేనేజరుగారిని అడగండి!" అంటూ సర్వరు కుర్రాడు మెల్లిగా జారుకున్నాడు.

చటోపాధ్యాయ తింటున్న ప్లేటు ఎదరకు తోసేసి లేచి నిలబడి చుట్టూ కలయజూశాడు. తరువాత చరచరా 'కౌంటరు' దగ్గరికి వెళ్ళేడు. "మేనేజర్! ఈ వేళ 'మెనూ' ప్రకారం చేపల కూరేనా?" అన్నాడు.





మెలిమెంటు

"అవునండి. కానీ, చేపలు బజారులో దొరకటంలేదు అందుకని, గుడ్లు వండించేను." అన్నాడు మేనేజరు

"సరే! మాకు ఇప్పుడు చేపలకూర కావాలి. ఇంతకీ వండిస్తారా? లేదా?"

"అలాగే? చేపలు ఎక్కడా దొరకటం లేదని చెప్పానుగా నాలుగయిదు రోజులుగా అసలు చేపలు మార్కెట్టులోకే రావటం లేదు. దొరకని కూర వండించమంటే ఎలా చెప్పండి?" అన్నాడు మేనేజరు వినయంగా

"సరే! ఎలా వండించరో చూస్తాం" అంటూ చటోపాధ్యాయ హాలు మధ్యలోకి వచ్చి "ఫ్రెండ్స్..." అంటూ గొంతు సవరించుకున్నాడు. అప్పటికే ఈ సంగతి చూచాయగా తెల్సిన చాలామంది భోజనం మాని అతని చుట్టూ గుమిగూడేరు. "ఈవేళ చాలా దుర్దినం..." అంటూ క్షణంసేపు 'రెస్పాన్సు'కోసం చుట్టూ కలయజూశాడు చటోపాధ్యాయ. తరువాత మళ్ళీ తన ప్రసంగం కొనసాగించేడు... "కేంటీన్‌లో మనకి దినం చేపల కూర వడ్డించాలి. కాని, చేపలు దొరకటంలేదని గుడ్డు వండేరు. అంటే, మేనేజిమెంటువారు మనం 'పూరు'కున్నామని, వారి చిత్తప్రకారం ప్రవర్తిస్తున్నారన్నమాట! వారు ప్రతి విషయంలోనూ మనపై ఎలా పెత్తనం చెలాయిస్తున్నారో తెలుసుకోవాలంటే ఈ చిన్న విషయం చాలు. ఈ రకమయిన అన్యాయాలు ఇక మనం కొనసాగనివ్వకూడదు. ఈ దినం చేపలకూర వండనిదానికి నిరసనగా మనం 'వాకౌట్' చేద్దాం" అన్నాడు ఆవేశంగా.

చుట్టూవున్న జనంలో కలకలం ప్రారంభమయింది.

"యూనియన్..." అంటూ రెండు చేతులూ ఎత్తి గట్టిగా అరిచేడు చటోపాధ్యాయ

"జిందాబాద్!" అన్నాయి కొన్ని గొంతులు!

కాని చటోపాధ్యాయకు సంతృప్తిగా అనిపించలేదు మరోమారు "యూనియన్" అంటూ పిడికిళ్ళు బిగించేడు. ఈమారు గొంతులన్నీ కలిసి "జిందాబాద్" అన్నాయి.

తల దించుకుని కేంటీనునుండి నడిచి కంపెనీ గేటు బయటకు వెళ్ళిపోయాడు చటోపాధ్యాయ చుట్టూవున్న మూడు వందలమంది కార్మికులూ అతన్ని అనుసరించేరు.

గేటు బయటకు రాగానే మళ్ళీ పెద్ద ఎత్తున నినాదాలు చేసేరు.

నినాదాలు చేసిన వారిలో సగం మందికి పైగా 'వాకౌట్' ఎందుకో అప్పటికీ అర్థం కాలేదు. "మనం 'ఈ వాకౌట్' ఎందుకు చేసేం?" అని అడిగేడు ఒకడు తన ప్రక్కనున్న వాణ్ణి. "ఏమో! తెలీదు! సంగారెందుకు? బయటకు వచ్చేసేం కదా,

(36 వ పేజీ చూడండి)

గ్రీటింగ్ కార్డులు

సంక్రాంతి సెట్లు

		'రకానికొకటి పోస్టేజితో చొప్పున	సహా ధర
గిఫ్ట్ ప్యాకెట్‌లు			
1	సంక్రాంతి లక్ష్మి సెట్	6 కార్డులు	10.50
2	మహిళల సెట్	9 కార్డులు	11.25
3	యువతుల సెట్	9 కార్డులు	9.25
4	సంక్రాంతి ఎసార్టెడ్	9 కార్డులు	6.75
గిఫ్ట్ బాక్స్‌లు (ఎక్స్‌పోర్టు క్వాలిటీ కార్డులు)			
3	సంక్రాంతి ప్రెజెంటేషన్ సెట్	12 కార్డులు	20.00
2	సంక్రాంతి ఎసార్టెడ్ ప్రెజెంటేషన్ సెట్	15 కార్డులు	20.00

Cards Crafts Classics

13/1, General Patters Road
Post Box No 2421
MADRAS-600 002, INDIA
Grams 'CARDCRAFTS'
Telephones 812208 & 83792



యెలిమెంటు

(18వ పేజీ తరువాయి)

ఇంక తెలుస్తుంది!" అన్నాడు వాడు సమాధానంగా.

అంతలోనే చటోపాధ్యాయ తన అనుచరులతో కలిసి అటు వచ్చేడు.

"ఇంతకూ మనం 'వాకౌట్' ఎందుకు చేసేంగ:రూ ?" అన్నారు కొంత మంది.

చటోపాధ్యాయ వాళ్ళవేపు హీనంగా చూసేడు 'ఆ విషయం మీరు అడగకూడదు, నేను చెప్పకూడదు' అన్నట్టున్నాయి అతని చూపులు.

కార్మికులందరూ తలో రకంగా మాట్లాడు కొంటున్నారు. కొంతమంది గుసగుసలాడు కుంటున్నారు. మరికొంత మందిదీనితో తమకేం సంబంధంలేనట్లు మీన మేషాలు లెక్కపెడుతూ నిలబడ్డారు. చాలా మంది చటోపాధ్యాయ చుట్టూ చేరారు. ఎవరి అనుమానాలు వాళ్ళు బయట పెడుతున్నారు.

ఈ రకమయిన కలకలం చటోపాధ్యాయకు నచ్చలేదు. క్రమశిక్షణ లోపిస్తే నాయకత్వం చేయటం మహా కష్టమని అతనికి తెలుసు. ఇంతకుముందు తాను చేయించిన రెండు సమ్మెలూ అందుకే విఫలమయ్యాయనీ తెలుసు. మనుషుల్నందరినీ ఒకే తాటిమీదకు తెచ్చి నిలబెట్టేవి కేవలం నినాదాలు మాత్రమేనన్న సంగతి అతనికి బాగా ఒంటబట్టింది.

అందుకే తను మాట్లాడబోయేముందు మరోసారి గొంతుచించుకొని "యూనియన్" అన్నాడు.

"జిందాబాద్!" అంటూ గొల్లుమన్నారు కార్మికులు.

"మేనేజ్‌మెంట్..." అన్నాడు.

సగంమంది "డౌన్‌డౌన్" అన్నారు.

సగంమ్మంది "జిందాబాద్" అన్నారు.

చటోపాధ్యాయ కళ్ళలో రక్తం జేవురించింది. అతని ముఖం కోపంతో, అసహనంతో కందగడ్డలా అయిపోయింది.

"నేను 'మేనేజిమెంట్' అంటే అందరు 'డౌన్ డౌన్' అనాలి" అన్నాడు ఆవేశంగా.

అంతలో ఒకడు ముందుకొచ్చి, "అదేమిటి బ్రదర్! నాలుగు దినాల క్రితమే కదా, మేనేజిమెంట్ అంటే జిందాబాద్ అనాలని చెప్పేవు" అంటూ తన సందేహాన్ని వ్యక్తం చేశాడు

"అప్పుడు బోనస్ ఇచ్చారు కనుక అలా అన్నాం. ఇప్పుడు మనల్ని 'ఎక్స్‌ప్లాయిట్' చేసి పెత్తనం చలాయిస్తున్నారు కనుక డౌన్‌డౌన్ అనాలి" అంటూ విషయాన్ని విశదీకరించాడు.

మొత్తానికి పరిస్థితి అంతాగోలగా తీన్ తేరాగా తయారయింది.

అంతలో పాలకవర్గంవారు సంభాషణలకు పిలుస్తున్నారని కబురొచ్చింది

చటోపాధ్యాయ మరి నలుగురు అనుచరులతో కలిసి లోనికి వెళ్ళేడు.

"మీరు ఇలా ప్రతి చిన్న విషయానికీ 'వాకౌట్' చేయటం బాగులేదు". అన్నారు

పాలకవర్గంవారు.

''ఇలా ప్రతి చిన్న విషయంలోనూ మీరు అధికార దర్పం చూపించటం కూడా బాగు లేదు'' అన్నాడు చటోపాధ్యాయ.

''ఇందులో అధికార దర్పం చూపించట మేముంది? బజారులో చేపలు దొరక్కపోతే కేంటీను మేనేజరు మాత్రం ఏంచేయగలడు మేం మాత్రం ఏం చేయగలం ? బజారులో చేపలు ఎందుకు దొరకటంలేదో తెలుసు కొమ్మంటే ఇప్పుడే ఇద్దరు సభ్యులతో ఒక కమిటీ వేస్తాం. వాళ్లు సంగతి తెలుసుకొని నివేదిక మనకి ఈ వారంలో ఇస్తారు. అంతే కాని ప్రతి చిన్న విషయానికి మీరు 'వాకౌట్' చేస్తే మేం కంపెనీ 'లాకౌట్' చేయ లసి వుంటుంది'' అన్నారు పా.వ.వారు.

''ఎలా 'లాకౌట్' చేస్తారో చూస్తాం. మేం ఈ క్షణం నుంచీ మా 'వాకౌట్'ని సమ్మెగా మారుస్తున్నాం. గేటు దగ్గర శిబిరం వేసుకొని నిరశన వ్రతం ఆరంభించ బోతున్నాం'' అంటూ చటోపాధ్యాయ ఆవేశంగా కుర్చీలోంచి లేచాడు. అతనితో బాటే అతని అనుచరులూ లేచారు.

గదిలోంచి అయటికి వెళ్లిపోతూంటే మంత్రిగారు ఎదురొచ్చేరు తలమీది టోపీ సర్దుకుంటూ సంగతి విచారించేరు.

''మీరు సంగతి తేలకుండా సంభాషణ ఆపేసి ఇలా బయటకు రావటం బాగులేదు మీ ఇరుపక్షాలకూ మధ్య సఖ్యత కుదర్చ టానికి నేను సరాసరి ఇంద్ర ప్రస్థం నుండి వచ్చేను. లోపలకు పదండి!'' అంటూ కార్మిక నాయకుల్ని మళ్లీ సంభాషణలకు కూర్చోబెట్టారాయన.

ఇంద్రప్రస్థం నుండి వచ్చిన మంత్రి వరేణ్యులు చాలా ఘనులు. అంతకు ముందు రోజే బెంగాల్‌లో రెండు సమ్మెలు ఆపు చేయించి, రెండు కంపెనీలు మూయించి ఈ దినం ఇక్కడికి వచ్చేరు. ఈ దినం రాత్రిలోగా ఇక్కడి సమస్యను పరిష్కరించి మరునాడు మరో ఊరికి వెళ్లాలాయన!

''అయితే చేపల కూర గురించి ఇంత గొడవవచ్చి పడిందన్నమాట...'' అంటూ అర్థోక్తిగా ఆగేరు మంత్రి వరేణ్యులు.

తరువాత ఇరుపక్షాల నుండీ వ్యవహారం విన్నారు.

విన్న తరువాత ఇరుపక్షాలతోనూ సంప్ర దింపులు విడివిడిగా జరిపేరు.

కాఫీ ఫలహారాలు ముగించి మళ్లీ 'మీటింగు' పెట్టేరు.

''చేపలు బజారులో ఎందుకు దొరకటం లేదన్నది నాకు అనూహ్యమయిన సంగతిగా వుంది. అందునా ఈ వూరు సముద్ర తీరంలో వుంది. చేపలు దొరకటం లేదంటే చాలా చింతించ వలసిన విషయం. ప్రస్తుతం మనకి చింతించటానికి టైము లేదు కనుక దానికి వేరే కమిటీ వేయిస్తాను. కాని, ఇలాటి కంపెనీలూ సమ్మె జరగట మంటే అది దేశ సౌభాగ్యానికి సంబంధిం చిన విషయం...'' మాటలు ఆపి ఇద్దరు టోపీ ఒకసారి సర్దుకున్నారు ''అసలే మన దేశంలో సున్నితమైన పరికరాల తయారీ కరువయి పోయింది. వాటిని దిగుమతి చేసుకునేందుకు చాలా విదేశీ మారకం నష్టమయి పోతోంది. 'ఇన్‌స్ట్రుమెంట్లు' తయారుచేసే ఈ కంపెనీలో ఒక్కగంట ఉత్పత్తి ఆగిపోతే అది దేశ సౌభాగ్యానికి ఎంతో నష్టం. అందుకని, మీరు వెంటనే పనుల్లో చేరిపొండి. చేపలు ఎందుకు దొరకలేదో, అసలు దొరక్క పోవటం నిజం అవునో కాదో నేనుస్వయంగా విచారిస్తాను'' అని గడగడా మాట్లాడి ఆయాసం తీర్చు కునేందుకు ఆగేరాయన.

చటోపాధ్యాయకు ఈ సలహా అంత రుచించలేదు.

''అదేం కుదరదు. వెనువెంటనే అసలు కారణం మీరు కనుక్కోవాలి. చేపలు దొరక్కపోవటమే నిజమయితే, అందుకు తగిన కారణం మీరు మాకు చెప్తే రేపే పనుల్లో చేరిపోతాం. లేదా మా సమ్మె కొనసాగిస్తాం. అయితే, పనిలోకి చేరాక మాత్రం మాకు మూడు రోజులు వరుసగా చేపలే వండించాలి.'' అన్నాడు.

ఇది కొంత సబబుగానే అనిపించింది మంత్రిగారికి.

చేపలు మార్కెట్టులోకి వచ్చేక వరుసగా మూడు దినాలు చేపలకూర వండించటానికి మేనేజిమెంటు వారిచేత ఒప్పించారు.

''ఆ విషయం మేం తప్పక ఆలోచించి ఆచరిస్తాం'' అన్నారు పా. వ. వారు.

సాయంకాలంలోగా చేపలు దొరకని కారణం విచారిస్తామని చెప్పి మంత్రిగారు హుటాహుటిని కారులో బయలుదేరి మార్కెట్టుకు వెళ్లారు.

ఆ వూరంతటికీ అదే పెద్ద బజారు. చిన్న వాన పడితే చాలు, బజారుచుట్టూ చెరువులా తయారవుతుంది. వూళ్లోవాళ్లకు ఉచితంగా ఈతనేర్పే ఉద్దేశంతో ఆ వూరి

యువతరం

1960 సంవత్సరములో పామర్రులో పుట్టిన యస్. వి. సురేష్ ప్రస్తుతం విజయవాడలో బి. కాం చదువుకుంటున్నాడు.

జిల్లా స్థాయిలో జరిగిన ''సైన్సు ఎగ్జిబిషన్'' లో ఫిజిక్స్ ప్రదర్శనలో రెండవ బహుమతిని అందుకున్న యితనికి కార్టూన్లు వెయ్యటం, లైబ్రరికి వెళ్ళటం ముఖ్య హాబీలు. దాదాపు అన్ని మాస, వారపత్రికలలో తన కార్టూన్స్ ప్రచురింపబడినవని చెప్పాడు. కార్టూన్ అంటే ఏమిటి అని అడగగా 'హాస్యముతోపాటు చమత్కారము జోడించి యున్నదే' అని తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. ఈ మధ్య ఇటువంటి కార్టూన్స్ రావటంలేదని ఫిర్యాదు చేస్తున్నాడు. బాపు, జయదేవ్, బాబు తన అభిమాన కార్టూనిస్టులన్నాడు. ఇతడు, కొంతమంది విజయవాడలోని కార్టూనిస్టులు కలిసి శ్రీ గీతా సుబ్బారావుగారి ఆధ్వర్యములో ''గీతా కార్టూనింగ్ ఇనిస్టిట్యూట్''ని స్థాపించారట! సినిమా తారలని, మంత్రులను చూడాలని కోరికవున్న ఇతడు కొంతమందినే చూడగలిగానని బాధపడ్డాడు. ఏ ఆట అంటే ఇష్టం అని అడిగినప్పుడు బాడ్మింటన్ ఆడతానని చెప్పాడు.

[జె. పి.]

దేవి పిల్సు

REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన,
శ్రమముగాకాక పోయిన, బాధతో కూడిన,
లేక ఆగిపోయినబహిష్టుకు
ప్రతిలేమము ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs. SEENU & Co. MADRAS-21

డా. పి.వి.కె. రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్

వైద్య విద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం నరముల బల
హీనత, అంగము చిన్నదగుట,
శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము,
సుఖరోగములకు, మానసిక
వ్యాధులకు శాస్త్రీయ చికిత్స,
పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

కేశవర్ధినిని

మీరు తలకు రాసుకొనే నూనెలో కలిపి ఉపయోగిస్తే అధికంగా మంచి గుణాన్ని పొందుతారు. మీ తల వెంట్రుకలు ఒత్తుగా రోజు రోజుకీ పొడుగ్గా పెరుగుతాయి.

దక్షిణ భారతదేశపు సాంప్రదాయిక కేశ సౌందర్య రహస్యమే కేశవర్ధిని. మీరు వాడుకొనే తలనూనెలో కేశవర్ధినిని కలిపి ప్రతీ రోజూ తలకురాసి తల చర్మానికి అంటేటట్లు చేయండి. మీ తల వెంట్రుకలు ఊడి పోకుండా జేసి ఆరోగ్యవంతంగా అందంగా పెరిగించటానికి ఇదేమంచి మార్గము ఇప్పుడే కేశవర్ధినిని ఉపయోగించడం మొదలు పెట్టండి. కేశవర్ధిని సాధారణ తల నూనెకాదు. దీన్ని కొబ్బరినూనె లోనో లేక మీరు వాడే ఇతర తల నూనెలోనో కలిపి వాడాలి.

కేశవర్ధిని ప్రోడక్ట్స్, ఆర్కాటు రోడ్డు, మద్రాసు—600 087

OBM 3837/2 TG

స్టాకు వున్నంతవరకు ప్రతి బాటిల్‌తో 1978 కేలండరు ఉచితము.

యెలిమెంటు

మునిసిపాలిటీవారు దయతలచి ఆ చెరువును అలాగే వుంచటం చాలా సంవత్సరాలుగా అలవాటు చేసుకున్నారు. మంత్రిగారు కారు దిగి వారి సెక్రటరీ సహాయంతో ఈదు కొంటూ మార్కెట్టులోకి ప్రవేశించారు. అయితే, మార్కెట్టు గేటుదాటి లోనికి వెళ్లటానిక్కి ఆయన కొంత కష్టపడవలసి వచ్చింది. ఎందుకంటే, దానికున్న గేటులు చాలా చిన్నవి. ఒక మామూలు మనిషి దూరటానికి మాత్రమే పనికి వస్తాయి. చాలా ఇరుకుగా దానిలోంచీ దూరి లోనికి వెళ్లేరు మంత్రిగారు ఇంత కష్టమూపడి లోనికివెళ్లే మార్కెట్టులోపల ఒక్క చేప కూడా కనిపించలేదాయనకు. చేపలు అమ్మ కునే వాళ్లందరూ ఎండు చేపల్లా వున్నారు. అతి దీనమయిన ముఖాలతో ఖాళీగా పని లేకుండా కూర్చొని ఆడా మగా విబేధం లేకుండా తల్లోపేలు చూసుకుంటున్నారు. మంత్రిగారివంక ఒకమారు చూసి మళ్లీ వాళ పనిలో మునిగిపోయారు.

"చేపలమ్ముకునేవాళ్లు! చేపలమ్ముకునే వాళ్ళా! మీరు చేపలు ఎందుకు అమ్మటం లేదు? మీరు చేపలు అమ్మకపోవటంవలన ఒక పెద్ద కంపెనీ సమ్మెలోకి దిగింది." అన్నారు మంత్రిగారు.

చేపలమ్ముకునే వాళందరూ పేలు చూసుకోటం మాని ఘొల్లుమని ఏడ్చేరు! తరువాత మొత్తుకున్నారు! ఆ తరువాత తిరిగ్గా ఏడుస్తూ మొత్తుకున్నారు! మంత్రిగారు గాభరాపడిపోయారు! వాళ్లెందుకు మొత్తుకుంటూ ఏడుస్తున్నారో ఆయనకు అర్థంకాలేదు! వాళ్లు ఏడవటం పూర్తి అయ్యాక ముక్తకంఠంతో ఇలా అన్నారు. "మేవూ చేపలకోసఁవే కూకున్నా మండి! మారు బేరగాళ్లా సరుకే తేవటం లేదు! నాలుగు రోజులనుండి వీరని ఏగానీ కూడా సూడలేదు."

మంత్రిగారు మారుబేరగాళ్ల దగ్గరకు వెళ్లారు.

మారుబేరగాళ్లు 'మారువాడీ' వాళ్లలా వున్నారు!

'మారు బేరగాళ్లు! మారు బేరగాళ్లా! మీరు చేపలు విందుకు తేవటంలేదు? మీ వలన ఒక పెద్ద కంపెనీ సమ్మెలోకి దిగింది'' అన్నారు మంత్రిగారు,

"మీరలా సెలవిస్తే ఏం సెప్పవండి?! లసలు జాలరోళ్ళు ఎవరూ సముద్రంమీదికి ఎళ్ళందే! ఈ నాలుగు రోజులనుండీ ఒక్క సేపయినా పట్టలేదు! ఎక్కడనుంచి తెమ్మంటారండి సేపలు? వంకాయలేటి సెట్లు దులిపి పట్రాడానికి?" అన్నారు కొంత రెచ్చిపోయి

నాళుగు రోజులబట్టి కమీషను లేదని వాళ్లకి ఒళ్ళు మంటగా వుంది! మంత్రిగారు వెంటనే జాలారివాళ్లు వుండే సముద్ర తీరానికి చేరుకున్నారు. కారు ఆగగానే నల్ల చేపలాటి జాలారివాళ్లు మెడలో ట్రాన్సిష్టర్లతో, కెమేరాలతో చుట్టుముట్టేరు.

"సార్! కెమేరాలుసార్!" అని ఒకడు; "స్మగుల్డు టేపు రికార్డరు వుంది చూపించమంటారా?" అని ఒకడు; "మంచి విస్కీ సార్! ఫార్టీ రుపీస్! నైస్ డ్రింక్!" అని మరొకడు; అందరూ తలోక రకంగా మాట్లాడుతూ మంత్రిగారి చుట్టూ మూగేరు.

"సెక్రటరీ! వీళు ఏదో చెప్తున్నారు చూడు!" అంటూ వాళ్ళని సెక్రటరీకి అప్పజెప్పి ఆయన జాలరి గుడెసెల వద్దకు వెళ్లేరు

గుడిసెల దగ్గర ముసలివాళ్ళు కూర్చొని వలలు అల్లుకుంటున్నారు. మరి కొంత మంది ట్రాన్సిష్టర్లు పెట్టుకొని వార్తలు, పాటలు వింటున్నారు.

"జాలరివాళ్ళా! జాలరివాళ్లా! మీరు సముద్రం మీదికి వెళ్లి చేపలు ఎందుకు పట్టుకురాలేదూ? మీరు చేపలు తేని కారణంగా ఒక పెద్ద కంపెనీ సమ్మెలోకి దిగింది!" అన్నారు మంత్రిగారు.

"నాలుగు రోజుల క్రితం నుండి రోజా తుఫానొస్తుందని రేడియోలో సెప్తున్నారు సువ్వినుకోలేదేటి? పైగా, మాం సముద్రం మీదికి వెందు వెల్లలేదని అడుగుతున్నావా? తుఫాను రాలేదు, వల్లకాడూ లేదు! ఈ నాలుగు రోజులూ మా నోటికాడ కూడడిపోవాది" అన్నాడొక ముసలాడు.

మంత్రిగార్కి అసలు కిటుకు తెలిసిపోయింది!

ఆయన తిన్నగా రేడియో కేంద్రానికి వెళ్లేరు!

'సార్! మా కోడి గుడ్డు పెట్టింది కాని పొదగటం లేదు! మీరు 'సలహాలు' కార్యక్రమంలో చెప్పినట్లు కూడా ప్రయత్నాలు చేసేం! అయినా పొదగలేద! మీ కేంద్రానికి పంపితే పొదిగించి పంపగలరా?' అని ఎవరో సోమలింగపాలెం శ్రోత వ్రాసిన ఉత్తరానికి సమాధానం కోసం అందరూ కూర్చొని ఆలోచన సాగిస్తున్నారు.

కొందరు కోడిగుడ్డు పొదిగించి పంపటానికి ఏదైనా 'జి వో' వుందేమోనని వెదుకుతున్నారు.

మంత్రిగార్ని చూడగానే అందరూ లేచారు!

పనసకాయ దొరికినపుడే తద్దినం పెట్టాలన్న సంగతి వారికి అనుభవ పూర్వకంగా బాగా అర్థమయింది!

"సార్! 'కార్మికులు — సమ్మెలు' అనే విషయంపై మీతో 'ఇంటర్వ్యూ' చేద్దామనుకుంటున్నాం" అన్నారు వాళ్ళు.

"ఇంటర్వ్యూ సంగతి తరువాత చూద్దాం అవతల కొంప మునిగింది!" అంటూ కొంతసేపు నిట్టూర్చి "రేడియో వాళ్ళా! రేడియోవాళ్లా! తుఫానొస్తుందని నాలుగు రోజులుగా తప్పు 'ఎనవున్సుమెంటు' ఎందుకు చేస్తున్నారు?" అన్నారు.

"అవునుసార్! మేం చెప్పిన మాట నిజమే! తుఫాను రాని మాటా నిజమే! కాని అందులో మా తప్పేమీలేదు! అది వాతావరణ సంస్థ వారిచ్చిన భోగట్టా! మేం ఏమీ చేయలేము" అన్నారు ఏక కంఠంతో దీనంగా! ఆ 'మూడ్' చెదిరిపోతుందేమోనని ఒక రేడియో నాటిక రిహార్సల్ ప్రారంభించేరు వెంటనే!

మంత్రిగారు తిన్నగా వాతావరణ సంస్థ ఆఫీసుకు వెళ్లేరు.

"సంస్థవారూ! సంస్థవార్లూ! మీరు తుఫానొస్తుందని తప్పు భోగట్టా రేడియో వారికి ఎందుకిస్తున్నారు? మీ వలన పెద్ద కంపెనీ సమ్మెలోకి దిగింది!" అన్నారు.

"ఏం చెయ్యం సార్! 'రాడార్' లో ఒక 'ఎలిమెంటు' పాడయింది. అది తప్పుగా 'సిగ్నల్'ఇస్తోంది. ఆ 'ఎలిమెంటు' మార్చటానికి ప్రయత్నిస్తున్నాం. అంత వరకూ తుఫాన్ వస్తూనే వుంటుంది. మేం మాత్రం ఏం చేయగలం?" అన్నారు.

"ఆ 'ఎలిమెంటు' మీకు ఎవరు సప్లయి చేశారు?" అన్నారు మంత్రిగారు.

"బాబూ ఇనుస్ట్రుమెంటు కంపెనీ అని ఈ వూర్లోనే వుంది" అన్నారు వాళ్ళు.

మంత్రిగారి సమస్య విడిపోయింది! ఆయన హుటాహుటిని కంపెనీకి వచ్చేరు. "మీరు 'ఎలిమెంటు' సరిగ్గా చేయక పోవటంవలన ఈ అనర్థ మంతా వచ్చింది" అంటూ కథ అంతా వివరించేరు.

చటోపాధ్యాయకు ఇందులో న్యాయం కనుపించింది. మరునాడే కార్మికులు సమ్మె విరమించి పనుల్లో చేరిపోయారు. జాగ్రత్తగా పని చేసి దేశసౌభాగ్యానికి తోడ్పడతామని హామీలు ఇచ్చేరు.

మంత్రిగారు మరో.సమ్మె సంగతి తేల్చడానికి విమానం ఎక్కేరు.